www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

## ప్రధాన రహదారిపై ఇసుక లారీల దందాకు చెక్!



7లో..

## వర్ష బీభత్సం..



5వ పేజీలో

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 178, గురువారం 30-7-2026 ఎడిటర్ : చెంగపాంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

# ఢిల్లీలో టీపీసీసీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం

**న్యూఢిల్లీ, జులై 29 :**

తెలంగాణ కాంగ్రెస్‌పై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. ఇవాళ ఢిల్లీలో ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన తెలంగాణ కాంగ్రెస్ కో ఆర్డినేషన్ కమిటీ కీలక మీటింగ్ కొనసాగుతోంది. పార్టీ, ప్రభుత్వ కార్యాచరణపై దృష్టి సారించిన అధిష్టానం సంస్థాగత మార్పులు చేర్పులపై కసర్తతు చేస్తోంది. ఇక స్థానిక ఎన్నికల నిర్వహణపై పార్టీ పెద్దలు ఈ సమావేశంలో కీలక కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరుపై కూడా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

## 7,437 ఉద్యోగాలకు నోటిఫికేషన్

### తెలంగాణలో పోలీసు, ఫైర్, జైళ్ల శాఖల్లో భారీగా ఖాళీల భర్తీ

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ, తేదీలు త్వరలో ప్రకటన

### దరఖాస్తుకు ముందే వైద్య పరీక్షలు చేయించుకోవాలని అభ్యర్థులకు సూచన






**హైదరాబాద్, జులై 29:**

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి బుధవారం నాలుగు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసింది. పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఫైర్ అండ్ డిజాస్టర్ రెస్పాన్స్, జైళ్లు, కరెక్షనల్ సర్వీసెస్ విభాగాల్లో ఈ నియామకాలు చేపట్ట నున్నారు. ఈ మేరకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**విభాగాల వారీగా ఖాళీల వివరాలు**

తాజా నోటిఫికేషన్ల ప్రకారం, అత్యధికంగా పోలీసు శాఖలోనే పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో 3,697 సివిల్ కానిస్టేబుల్, 1,052 ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు 148 ..మిగతా 2లో





### పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లుకు

# లోక్‌సభ ఆమోదం

### పరీక్షల అక్రమాలకు పాల్పడితే 10 ఏళ్ల జైలు, రూ.10 కోట్ల వరకు జరిమానా

### ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు.. మూడు నెలల్లోగా తీర్పునకు నిబంధన

### నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు, మంత్రి రాజీనామా నేపథ్యంలో ఈ పరిణామం

### పరీక్షల వ్యవస్థలో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి

**న్యూఢిల్లీ, జులై 29 :**

దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన పరీక్షల పేపర్ లీకేజీలు, అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ పరీక్షల సవరణ బిల్లు-2026'కు లోక్‌సభ బుధవారం ఆమోదముద్ర వేసింది. రెండు రోజుల పాటు వాడివేడిగా సాగిన చర్చల అనంతరం వాయిస్ ఓటు ద్వారా ఈ కీలక బిల్లును సభ ఆమోదించింది. పరీక్షల వ్యవస్థలో పారదర్శకతను పెంచడం, విద్యార్థుల భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకొచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. 2024 నాటి ..మిగతా 2లో



### అమిత్ షాపై రాహుల్ గాంధీ

# మరోసారి ఆరోపణలు

### బీజేపీ, ఆర్ఎస్ఎస్‌కు ఎప్పటికీ క్షమాపణ చెప్పను: రాహుల్ గాంధీ

### విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని ఆరోపణ

### మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్ల ప్రస్తావన

### అమిత్ షా పోలీసులతో మాట్లాడారని వ్యాఖ్య

### రాహుల్ ఆరోపణలను ఖండించిన కేంద్రం

**న్యూఢిల్లీ, జులై 29 :**

లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు. జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపిన ...మిగతా 2లో

# వారి హయాంలోనే కట్టడం.. కూలడం చూశాం

### కాళేశ్వరంపై కెటిఆర్ మాటలు సిగ్గుచేటు

### దీనిపై ఇంకా సమర్థించుకోవడం సిగ్గుచేటు

### ఎన్‌డీఎస్ఏ నివేదిక మేరకు చర్యలు తీసుకుంటున్నాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

2లో..







# మెట్రోలో ప్రయాణించిన సీఎం విజయ్

**చెన్నై జులై 29 :**

తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ తన మార్క్ పాలన చూపిస్తున్నారు. ఓ కుర్ర ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకుంటే...ప్రజలకు ఎలాంటి కష్టాలు రాబోవని నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఇప్పటి వరకు, అనేక రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, సరికొత్త పాలన అందిస్తున్నారు. ఇక లేటెస్ట్ గా చెన్నై మెట్రోలో ప్రయాణించి అందరికి షాక్ ఇచ్చారు సీఎం విజయ్. మెట్రో రైలులో ఓ సామాన్య ప్రయాణికుడి లాగా బుధవారం ప్రయాణించారు. నందనం వరకు మెట్రోలో వెళుతూ తోటి ప్రయాణికులతో సరదాగా మాట్లాడి.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విజయ్ ని చూసి ప్రయాణికులు, అభిమానులు ఉత్సాహంతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ఈ వీడియో వైరల్ గా మారింది.

### ట్రైనీ ఐపీఎస్

# ఉదయ్ కృష్ణరెడ్డికి రిమాండ్

### ట్రైనీ ఐపీఎస్ అధికారిణిపై లైంగిక వేధింపుల కేసు

### ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణ రెడ్డికి ఆగస్టు 11 వరకు రిమాండ్

### చంచల్‌గూడ జైలుకు తరలించిన పోలీసులు

### తమది ఇద్దరి అంగీకారంతో కూడిన సంబంధమని నిందితుడి వాదన

### ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయించిన ఉదయ్

2లో..



# జర్నలిజం అంటే ఏమిటి? చరిత్ర ఎలా మొదలైందంటే..!?

**నేలకొండపల్లి, జూలై 29 (భద్రాద్రి న్యూస్):** సమాజంలో జరుగుతున్న వాస్తవ సంఘటలను ప్రజా మాధ్యమాల ద్వారా ప్రసారం చెయ్యడానికి రాత, దృశ్య, శ్రవణ రీతులలో తయారుచేసే కార్యకలాపం..అంటే సమాజం గురించి సమాజానికే తెలియజేయడం జర్నలిజం. అంటే అంతర్గతంగానే ఉండిపోయే విషయాలను బహిర్గతం చెయ్యడం పాత్రికేయం ఉద్దేశాలు. ఒక జరిగిన సంఘటనను రాసి లేదా చిత్రీకరించడాన్ని తెలుగులో వార్త అని అంటారు. ఈ ప్రక్రియలో పాత్రికేయులు, ఇతరులు భాగస్వాములు. పాత్రికేయం (జర్నలిజం) అనేది ప్రజలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, పరిశీలించి, నిజానిజాలను నిర్ధారించి, నిష్పాక్షికంగా ప్రజలకు అందించే వృత్తి, కళ, సామాజిక బాధ్యత, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు ప్రజల తరఫున అధికారాన్ని ప్రశ్నించే, ప్రజా ప్రయోజనాలను కాపాడే బాధ్యతను పాత్రికేయం నిర్వర్తిస్తుంది కాబట్టి ప్రజాస్వామ్యంలో పాత్రికేయాన్ని "నాలుగో స్థంభం" గా అభివర్ణిస్తారు. నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం, ప్రభుత్వం, సంస్థలు, అధికార వ్యవస్థలను జవాబుదారీగా ఉంచడం, ప్రజాభిప్రాయాన్ని నిర్మించడానికి వేదిక కల్పించడం, అవినీతి, అక్రమాలు, సామాజిక అన్యాయాలను వెలికితీయడం, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడం... పాత్రికేయం ప్రధాన లక్ష్యాలు. సత్యనిష్ఠ, నిష్పాక్షికత, కచ్చితత్వం, సమతుల్యత, బాధ్యత, నైతిక విలువలు పరిరక్షించడం మంచి పాత్రికేయం లక్షణాలు. వార్తలను వాస్తవాధారాలతో ధృవీకరించడం, పుకార్లు, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండటం, అన్ని పక్షాల అభిప్రాయాలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం., ప్రజా ప్రయోజనానికే ప్రాధాన్యం ఇవ్వడం, అధికారాన్ని ప్రశ్నించడంలో ధైర్యం, ప్రజల పట్ల బాధ్యత కలిగి - ఉండడం.. పాత్రికేయుని బాధ్యతలు. పాత్రికేయాన్ని...వార్తా పాత్రికేయం, పరిశోధనాత్మక పాత్రికేయం, రాజకీయ పాత్రికేయం, ఆర్థిక పాత్రికేయం,క్రీడా పాత్రికేయం, విజ్ఞాన, సాంకేతిక పాత్రికేయం, డిజిటల్/మల్టీమీడియా పాత్రికే యంగా విభజించవచ్చు. "వార్త చెప్పడం మాత్రమే పాత్రికేయం కాదు; నిజాన్ని వెలికితీసి, ప్రజలకు నమ్మకమైన సమాచారాన్ని అందించడం, ప్రజా ప్రయోజనాలను కాపాడటం పాత్రికేయం యొక్క అసలు సారాంశం." అమెరికన్ పాత్రికేయుడు జోసెఫ్ పులిట్జర్ చెప్పిన భావం పాత్రికేయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది: "సమాజ పురోగతికి, సంస్కరణలకు, ప్రజా సేవకు అంకితమైన స్వతంత్ర పత్రికే ప్రజాస్వామ్యానికి నిజమైన బలం." సంక్షిప్తంగా చెప్పాలంటే, పాత్రికేయం ప్రధానంగా ప్రజలు వాస్తవం తెలుసుకునే హక్కును కాపాడే బాధ్యతాయుతమైన ప్రజాసేవ. వార్తను ఇంగ్లీషులో న్యూస్ అంటారు. 17వ శతాబ్దానికి పూర్వం వార్తాపత్రికల ఆవిష్కరణకు ముందు కేంద్రీకృత సామ్రాజ్యాల కాలంలో కొన్ని ప్రభుత్వాలు అధికారిక బులెటెన్లను, ఆజ్ఞలను పంపిణీ చేసేవారు. 14వ శతాబ్దం నాటికే ఇటలీ, జర్మన్ దేశాల నగరాలలో వ్యాపారస్థులు ముఖ్యమైన వార్తా సంఘటనలను చేతిరాత పత్రాలలో కూర్చి వాటిని తమ వ్యాపార సంబంధీకులతో పంచుకునేవారు. ఈ పత్రాలకు ముద్రణ యంత్రాన్ని వాడుకోవాలన్న ఆలోచన 1600 కాలంలో మొదటగా జర్మనీలో వచ్చింది. కొన్ని దశాబ్దాల తర్వాత, పారిస్, లండన్ లలోని జాతీయ ప్రభుత్వాలు అధికారిక వార్తాలేఖలను ముద్రించడం మొదలుపెట్టాయి. వార్తలు ఒకరి నుంచి మరొకరికి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి చేరడం వలన సమస్యలు పరిష్కరించుకోవడానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు ఒక ప్రాంతంలోని పలు సమస్యలను వార్తా ప్రసార సాధనాలు ప్రసారం చేయడం ద్వారా వెంటనే సంబంధిత శాఖ ఆ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారు. ఒక సమస్యను ఫిర్యాదు చేయటం ద్వారా పరిష్కారమయ్యే సమయం కన్నా వార్త ప్రసార సాధనాల ద్వారా ప్రచురితమైన సమస్య వేగంగా పరిష్కారమవుతుంది. తాజా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం, తెలుగు భాషలో నమోదైన పత్రికలు (దినపత్రికలు, వారపత్రికలు, మాసపత్రికలు తదితరాలు కలిపి) మొత్తం సుమారు 4,550 ఉన్నాయి. ఇది ఆంధ్రప్రదేశ్లో నమోదైన తెలుగు ప్రచురణల సంఖ్య మాత్రమే; ఇతర రాష్ట్రాల్లో నమోదైన తెలుగు పత్రికలను కలుపుకుంటే మొత్తం సంఖ్య మరింత పెరుగుతుంది. 2011 గణాంకాల ప్రకారం 2168 తెలుగు పత్రికలు (405 దినపత్రికలు, 372 వారపత్రికలు, 340 పక్ష పత్రికలు, 971 మాసపత్రికలు) ఐఆర్ఎస్ క్యూ-2, తెలుగు న్యూస్ ఏజెన్సీలో ఐఎన్బీ గుర్తింపు పొందిన బీఎన్ఏ, ఏఎన్ఐలు ఉన్నాయి. తెలుగు పత్రికలు టీవీ న్యూస్ చానల్స్ న్యూస్ ఏజెన్సీలు ఉన్నాయి. పత్రికల్లో దిన పత్రిక, వార, పక్ష, మాస పత్రికలు అనేకం ఉన్నాయి. **అయితే, భారతదేశంలో మే 2026 నాటికి అన్ని భాషల కలిపి నమోదైన పత్రికలు :**

దినపత్రికలు -20,264, సాయంత్రం దినపత్రికలు-769, వారపత్రికలు-46,485, పక్షపత్రికలు- 16,685, మాసపత్రికలు-48,303, త్రైమాసిక పత్రికలు-9,095, ఇతర కాలవ్యవధి ప్రచురణలు కలిపి మొత్తం-1,49,809.

# కాన్‌రాయ్ స్కూల్ విద్యార్థుల క్రమశిక్షణపై లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రశంసలు

**- ఖమ్మంలో విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న గవర్నర్ మనోజ్ సిన్హా**





**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్):** ఖమ్మం నగరంలోని కార్పొరేషన్ పరిధి వెలుగుమట్లలో ఉన్న కాన్‌రాయ్ స్కూల్‌ను జమ్మూ ఒ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం సందర్శించారు. గవర్నర్ రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేరళ నుంచి ప్రత్యేకంగా వచ్చిన బ్యాండ్ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఏకశిల గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్ఎం పోడ్‌కాస్ట్ స్టూడియోను గవర్నర్ ప్రారంభించారు. అనంతరం స్కూల్ న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించి, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఇన్వెస్టిచర్ సెరిమనీ (విద్యార్థి నాయకత్వ బాధ్యతల ప్రదానోత్సవం)లో భాగంగా విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు గ్రహీతలు నాగబత్తిన భాస్కర్, పెసర ప్రభాకర్ రెడ్డిలను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ, ప్రతి శనివారం నిర్వహిస్తున్న "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, ప్రతిభ తనను ఎంతో ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు. స్కూల్ చైర్మన్ నామ తరుణ్ తన నాయనమ్మ నామ వరమ్మ పేరు మీద, లాభాపేక్ష లేకుండా చిన్న వయస్సులోనే విద్యాసంస్థను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో శిఖరాలను అధిరోహించాలని, చదువు ప్రాముఖ్యతను గుర్తించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం స్కూల్ ఆవరణలో వేప మొక్కను నాటారు. తదుపరి ఎన్ఎస్పీ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయానికి చేరుకుని శివుని అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి నుంచి ఖమ్మం రూరల్ మండలంలోని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు ముత్తయ్య--వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి వారి విగ్రహాలకు నివాళులర్పించారు. వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని పరిశీలించారు. ఈ సందర్భంగా నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి వారు అందించిన సేవల గురించి నామ సోదరుడు సీతయ్య గవర్నర్‌కు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ మధు, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, నామ శ్రేయోభిలాషులు, డాక్టర్లు, లాయర్లు, ఛాంబర్ అఫ్ కామర్స్ సభ్యులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఆటోమొబైల్ మార్కెట్ లోకి టాటా సియారా ఈవి





**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్ ):-** ఖమ్మం లో టాటా మోటార్స్ వారు తమ సక్సెస్ మోడల్ అయిన టాటా సియారా నుండి కొత్తగా టాటా సియారా ఎలక్ట్రిక్ కార్ ను తమ అధీకృత డీలర్ అయిన వెంకటరమణ మోటార్స్ ద్వారా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య చేతులమీదుగా విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భం గా ముఖ్య అతిథి ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ... ప్రతిఒక్కరు డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పక ధరించాలని కోరారు. మన ఖమ్మం ప్రజలు టాక్స్ లు సకాలం లో కట్టి ఖమ్మం అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ ఈవీ వాహనాలు వాడటం వల్ల పొల్యూషన్స్ కూడా చాల వరకు నగరం లో తగ్గుతున్నది అని అన్నారు. వివిసి గ్రూప్ చైర్మన్ ఒ ఎండీ వంకాయలపాటి వెంకట రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... మా ఆహ్వానాన్ని మన్నించి మాకు టైం కేటాయించి వచ్చిన ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య కి ధన్యవాదములు చెబుతూ, ఈ టాటా సియారా ప్యాసింజర్ వేరియంట్ లలో మార్కెట్ లో సేల్స్ పరంగా ఒక ట్రెండ్ సృష్టించినది అని అన్నారు. అలాగే ఈ టాటా సియారా ఈవి కూడా కస్టమర్ల ఆదరణ పొందుతుంది అని నమ్ముతున్నాము అని అన్నారు . ఈ టాటా సియారా ఈవి 63 ఖౌఒ ఒ 75ఖౌఒ ల బ్యాటరీ సామర్థ్యం తో , ఒకసారి ఛార్జ్ చేస్తే సుమారు 665 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది అని అన్నారు, ఒకసారి 120ఖౌఒ ఛార్జింగ్ ఛార్జ్ చేస్తే 20 నిమిషాలలో 80 % వరకు ఛార్జ్ అవుతుంది అని అన్నారు. ముఖ్యం గా బ్యాటరీ పై మొదటి కస్టమర్ కు 15 సంవత్సరాల వారంటీ లభ్యమవుతుంది అని అన్నారు. బూట్ స్పేస్ 622 కెపాసిటితో , ట్రిపుల్ స్క్రీన్ డాష్ బోర్డు 12 .30 అంగుళాల వెడల్పు కలిగిన సెంటర్ మరియు ప్యాసింజర్ డాష్ బోర్డు కలిగి , డాల్ బీ ఆటోమోస్ , 12 జేబీఎల్ స్పీకర్ లు కలిగి , సెఫ్టీ పరంగా 06 ఎయిర్ బాగ్స్ తో , 540 డిగ్రీ అండర్ ఫ్లోర్ కెమరాతో , క్వాడ్ వీల్ డ్రైవ్ టెక్నాలజీ తో లభిస్తుంది అని అన్నారు. ఈ టాటా సియారా ఇవి ఎక్స్ షోరూం ధర 18 .79 లక్షల నుండి ప్రారంభమై 05 వేరియంట్ లలో లభ్య మవుతుంది అని అన్నారు. ఈ సందర్భముగా మా వెంకటరమణ మోటార్స్ టాటా కస్టమర్ ల కొరకు క్విక్ సర్వీస్ కూడా మా అన్ని సర్వీస్ సెంటర్ లలో లభ్యమవుతుంది అని , ప్రీమియం కస్టమర్ ల కొరకు సెపరేట్ బే లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అని చెప్పారు. ఈ అవకాశాన్ని మా వెంకటరమణ కస్టమర్లు సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమములో సంస్థ డైరెక్టర్స్ విశాల్ , సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాకు ఘన స్వాగతం

**- పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**- ఎన్ఎస్పీ అతిథి గృహంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన లెఫ్టినెంట్ గవర్నర్**





**ఖమ్మం ప్రతినిధి , జూలై 29 ( భద్రాద్రిన్యూస్):** జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేశారు. జిల్లా పర్యటన సందర్భంగా ఎన్ఎస్పీ అతిథి గృహానికి చేరుకున్న లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన కలెక్టర్, అధికారుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్పీ అతిథి గృహం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారుల గౌరవ వందనాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు లెఫ్టినెంట్ గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధిపై విస్తృతంగా వివరించారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, వ్యవసాయ అభివృద్ధి, పారిశ్రామిక పురోగతి, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, గ్రామీణ, పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం తదితర అంశాలపై వివరించారు. అదేవిధంగా జిల్లా భౌగోళిక స్వరూపం, సహజ వనరులు, సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని, జిల్లా ప్రజల ఆతిథ్యానికి అభినందనలు తెలియజేసిన అనంతరం తన తదుపరి పర్యటన కార్యక్రమాలకు హైదరాబాదు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగానికి చెందిన పలువురు అధికారులు, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

*- పెసర ప్రభాకర్ రెడ్డి కి ఘన సన్మానం*



**ఖమ్మం ప్రతినిధి, జూలై 29( భద్రాద్రిన్యూస్):** గురు పౌర్ణమి సందర్భంగా ది కాన్ రాయ్ పాఠశాలలో జరిగినటువంటి గురుపూజోత్సవ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టెంట్ గవర్నర్ మనోజ్ సింహా పాల్గొన్న ఈ కార్యక్రమంలో భాగంగా లెఫ్టెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా , , ది కాన్ రాయ్ పాఠశాల ఎండి నామా సీతయ్య , ది కాన్ రాయ్ పాఠశాల చైర్మన్ నామ తరుణ్ చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డిని, దుశ్శాలువా , స్వర్ణ నందితో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పాఠ్య పుస్తక రచయితగా, డిజిటల్ కంటెంట్ క్రియేటర్ గా, పెసర ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలను గవర్నర్ మనోజ్ సింహా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సన్మానం పొందిన సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మరియు డీఈఓ కార్యాలయఅధికారులు, సిబ్బంది మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# నామ తల్లిదండ్రుల స్మృతి వనాన్ని సందర్శించిన లెఫ్టినెంట్ గవర్నర్





**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29( భద్రాద్రిన్యూస్ ):** జమ్మూ & కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా బుధవారం ఖమ్మం పర్యటన లో భాగంగా రూరల్ మండలం గొల్లగూడెం గ్రామంలో ఉన్న నామ ముత్తయ్య--వరమ్మ స్మృతివనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తల్లిదండ్రులు నామ ముత్తయ్య, వరమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శించి, నామ ముత్తయ్య--వరమ్మ జీవిత విశేషాలు, సమాజానికి అందించిన సేవల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. అక్కడ ప్రదర్శించిన అరుదైన చిత్రాలను పరిశీలించారు. ఆ గ్యాలరీ ఫోటోల విశేషాలను నామ సోదరుడు సీతయ్య వివరించారు. స్మృతివనంలో ఏర్పాటు చేసిన మొక్కలను, పరిసరాలను పరిశీలించి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం అక్కడ నుంచి హైదరాబాద్ పయనమయ్యారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు విఫలం

**- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**- బీఆర్ఎస్ పోరాటంతోనే నంది మేడారం, గాయత్రి పంప్ హౌస్‌లు తిరిగి ప్రారంభం**

**- కాళేశ్వరం తెలంగాణకు జల ప్రాణేశ్వరం**



**ఖమ్మం ప్రతినిధి, జూలై 29( భద్రాద్రిన్యూస్ ):** కేసీఆర్‌పై రాజకీయ విద్వేషంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పన్నిన కుట్రలు విఫలం అయ్యాయని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. కేటీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో పార్టీ చేపట్టిన అవిశ్రాంత పోరాటం, ప్రజల తరఫున చేసిన నిరంతర ఒత్తిడి ఫలితంగానే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన నంది మేడారం, గాయత్రి పంప్ హౌస్‌ల మోటార్లను తిరిగి ప్రభుత్వం ప్రారంభించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జల ప్రాణాధారం అని, రాష్ట్ర భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని దూరదృష్టితో కేసీఆర్ ఈ మహత్తర ప్రాజెక్టును నిర్మించారని వరుస కరువు పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రజలకు సాగు, తాగునీటి భద్రత కల్పించడంలో కాళేశ్వరం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్వహించి, అన్ని పంప్ హౌస్‌లు, పంపింగ్ వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగం, ప్రజల నీటి అవసరాలను తీర్చడంలో కాళేశ్వరం ప్రాజెక్టు మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు.

# 7న హైదరాబాద్ లో పెన్షనర్ల మహాధర్నా

*- ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య*

*- డిఎస్ నకారా కు ఘన నివాళులు*

*- రెండు వేల కోట్లు ఎక్కడ?*




**ఖమ్మం ప్రతినిధి , జూలై 29 (భద్రాద్రిన్యూస్ ):** సమస్యల సుడిగుండంలో విలవిల లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్ లో పెన్షనర్ల మహాధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. బుధవారం పెన్షనర్ల పితామహుడు డి. ఎస్ నకారా వర్ధంతి సభకు అధ్యక్షత వహించిన పరిశపుల్లయ్య మాట్లాడుతూ.. మూడేళ్లు గడిచినా, పి ఆర్ సి జాడ తెలవటంలేదని,ఆరువిడతల డిఏ బకాయిలు పెట్టారని, హెల్త్ కార్డులు, స్కీమ్ గురించి పెద్ద పెద్ద ప్రకటనలు వచ్చాయని కాని ఆచరణలో ఏమీ లేదని, పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, ప్రత్యేకోపాధ్యాయుల సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు, 2024 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపు తదితర సమస్యలతో పెన్షనర్లు మానసిక వేదనకు గురి అవుతున్నారని చెప్పారు.

డిఎస్ నకారా వర్ధంతి సందర్భముగా ఖమ్మం జిల్లా నుండి పెన్షనర్లు ఉద్యమ సమరశంఖం పూరిస్తున్నామని, పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య డిమాండ్ చేసారు.

మే నెల పెన్షన్లు / వేతనాల నుండి హెల్త్ స్కీమ్ ప్రీమియం మినహాయిస్తున్న ప్రభుత్వం, రెండునెలలు గడిచినా కార్డులు ఇవ్వక, వైద్యం అందక స్కీమ్ పరిస్థితి అగమ్యగోచరంగా ఉండి పెన్షనర్లు తల్లడిల్లుతున్నారని పరిశపుల్లయ్య తెలిపారు.

ముందుగా పెన్షనర్ల పితామహుడు డి ఎస్ నకారా వర్ధంతి సందర్భముగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భముగా పెన్షనర్ల డిమాండ్ పోస్టర్లను రాష్ట్ర కార్యదర్శి వి మేరిఏసుపాదం, జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా శాఖ సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళ సత్యనారాయణ, కొలికొండ శరత్ బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శులు బోజెడ్ల కృష్ణకుమారి, తాడి అంజలి, సీనియర్ పెన్షనర్లు చీదిరాల వెంకటేశ్వర్లు, రాయల వెంకటేశ్వర్లు,ఎస్కే అబ్దుల్ షరీఫ్,కార్యదర్శులు బెల్లం రాధాకృష్ణ మూర్తి, గండ్లూరి కృష్ణారావు,పివిఆర్కేవి ప్రసాదరావు,కంచుమర్తి పుల్లయ్య, యండిహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
గురువారం
30 । జూలై । 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం,
భద్రాద్రి కొత్తగూడెం

## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ "కలశ యాత్ర"




**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్ ):** శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి 70 వ తిరునక్షత్రం (సప్తతి ) సందర్భంగా తలపెట్టిన కలశ యాత్ర లో భాగంగా బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ వరప్రదాత షిర్డి సాయి మందిరంకు రెండవ దేవాలయం గా చేరుకుంది . అలాగే మిగతా అన్ని డివిజన్లో కూడా ఈ కలశం పర్యాటిస్తుందని వికాస తరంగిణి అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు పేర్కొన్నారు . మొదటిగా కమాన్ బజార్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ప్రారంభమైందని అన్నారు . ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి , గ్రామానికి , నగరానికి ఒక కలశం వస్తుంది అక్కడ భక్తుల దగ్గర చేరుతుంది . ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీరామ నామస్వరం చేస్తూ కలశాన్ని తాకి రామ నామానికి జపిస్తూ దాంట్లో చిటికెడు బియ్యం వెయ్యడం జరుగుతుందన్నారు . ప్రతి సంవత్సరం శ్రీరామ చంద్ర స్వామి ప్రభు వారికి సహస్ర కలశ అభిషేకం జరుగుతుందని దాంట్లో భాగంగా దేశవ్యాప్తంగా భక్తుల దగ్గరకు తీసుకెళ్లి వారి స్పర్శతో పునీతః అయిన తర్వాత తిరిగి మళ్లీ చిన్న జీయర్ స్వామి ఆశ్రమానికి చేరి అక్కడ నవంబర్ 13 తారీకున సహస్ర కళాశాభిషేకము లో పునితమైన ఈ కలశంతో అభిషేకం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో పోట్ల మాధవరావు , శీలం కృష్ణ ప్రసాద్ , వేములపల్లి వెంకటేశ్వర్లు , కురివెళ్ల జగన్మోహన్రావు , ఉషా , దొడ్డప నేని పావని , సూర్య ప్రకాష్ , రవీందర్ తదితర భక్తులందరూ పాల్గొన్నారు .

## ఆగస్టు 1న జాబ్ మేళా

### - జిల్లా ఉపాధి కల్పన అధికారిణి మాధవి
### - హరేకృష్ణ చారిటీ వారిచే జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి, జూలై - 29(భద్రాద్రిన్యూస్ ):** ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు హరేకృష్ణ చారిటీ వారిచే ఆగస్టు 1న శనివారం రోజున ఉదయం 10 గంటలకు ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటీఐ **(Govt. ITI)** ప్రాంగణంలోని అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ **(ATC)** నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో డిస్ట్రిబ్యూషన్, ప్రొడక్షన్, మెయింటెనెన్స్, మిల్క్ ప్లాంట్, క్వాలిటీ, ఐటీ, పర్చేజ్, అకౌంట్స్, ఆపరేషన్స్ విభాగాల్లో ఇన్‌చార్జ్, ఎగ్జిక్యూటివ్, సూపర్‌వైజర్, టెక్నీషియన్, మేనేజర్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్, బీకాం, ఫుడ్ టెక్నాలజీ, కంప్యూటర్స్, హోటల్/హాస్పిటాలిటీ నేపథ్యంతో కూడిన ఏదైనా డిగ్రీ అర్హతలు కలిగి, సంబంధిత అనుభవం ఉన్న అభ్యర్థులు పోస్టును బట్టి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పోస్టులను బట్టి 18 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ఎంపికైన వారికి 20 వేల నుండి 80 వేల వరకు నెలవారీ వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల ధ్రువ పత్రాల జిరాక్స్ కాపీలు తీసుకొని ఆగస్టు 1న శనివారం నాడు నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు హరే కృష్ణ చారిటీస్ హెచ్‌ఆర్ సెల్ నెంబర్ 9372478535ను సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గురుపౌర్ణమి, జాతీయ పులుల దినోత్సవాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన త్రివేణి




**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్):** గురువుల గొప్పతనాన్ని చాటుతూ, జాతీయ జంతువు పులిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది అంటూ,ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్‌లో గురుపౌర్ణమి మరియు లిలిజాతీయ పులుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, గురువులు విద్యార్థుల జీవితాలకు మార్గదర్శకులని, పులులు పర్యావరణ సమతుల్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. గురువులను గౌరవించడం, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు గురువుల నుండి ఆశీస్సులు పొందగా, పులుల సంరక్షణపై అవగాహన కల్పించే ప్రసంగాలు, పోస్టర్ల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వివిధ విభాగల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువులకు వాసవి క్లబ్--వనితా క్రౌన్ ఇల్లందు వారి ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ఇల్లందు , జూలై 29( భద్రాద్రిన్యూస్):** గురు పౌర్ణిమ సందర్భంగా వాసవి క్లబ్ మరియు వనితా క్రౌన్, ఇల్లందు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాట్య గురువు బసవరాజు రాంబాబు ని, భగవద్గీత పారాయణ గురువు పుల్లూరి ఉమా ని శాలువాలు కప్పి సత్కరించి వారి సేవలను అభినందించారు. వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య మాట్లాడుతూ, గురు పౌర్ణిమ భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన రోజుగా భావించబడుతుందని తెలిపారు. మనకు జ్ఞానాన్ని అందించి, సన్మార్గంలో నడిపించే గురువులను స్మరించుకుని కృతజ్ఞతలు తెలియజేసే ప్రత్యేక దినమే గురు పౌర్ణిమ అని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అమూల్యమైందని, వారి మార్గదర్శకత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనితా క్రౌన్ అధ్యక్షురాలు కటకం అలేఖ్య, వాసవి క్లబ్ ఇల్లందు అధ్యక్షులు కటకం సత్యేందర్ కుమార్, ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు, వనితా క్రౌన్ కోశాధికారి సముద్రాల ఉషారాణి, వనితా వాలంటీర్లు కటకం ప్రణవి, పెండ్యాల భవాని పాల్గొన్నారు.

# మేరా యువ భారత్, ఖమ్మం ఆధ్వర్యంలో ముగిసిన 8 రకాల జిల్లాస్థాయి పోటీలు

**ఖమ్మం ప్రతినిధి, జూలై 29( భద్రాద్రిన్యూస్ ):-** భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఈరోజు జిల్లాస్థాయిలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే అంశం మీద 8 రకాల పోటీలు స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సునీల్ రెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ...యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వికసిత్ భారత్ సాధించడానికి యువత పాత్ర చాలా ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో జిల్లా నుంచి వచ్చిన యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి మాదకద్రవ్యాలకు లోబడి యువత చెడు మార్గం వైపు వెళ్తున్నారని, ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతలో అవగాహన బాగా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూపు డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ పోటీలు నిర్వహించి గెలుపొందిన యువతకు బహుమతులు అందజేశారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు పెయింటింగ్- సిహెచ్ లక్ష్మీప్రసన్న, షార్ట్ ఫిలిం/రీల్స్ - ఇ స్వేజన్, కవిత రచన- జి అక్షయ, స్లోగన్ రైటింగ్- ఎ అనన్య, ఉపన్యాస పోటీలు- బి రమ్యశ్రీ, నాటకం - ఎం గోపిక అండ్ టీం, గ్రూప్ డాన్స్-సిహెచ్ తేజశ్రీ అండ్ టీం , గ్రూప్ సాంగ్- అలెక్స్ అండ్ టీం. ఈ జిల్లా స్థాయి పోటీలలో






మొదటి బహుమతి సాధించిన వారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మేరా యువ భారత్ జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిపార్ట్మెంట్కు చెందిన జిల్లా అధికారి విజయరామ్ కుమార్ , ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి శ్రీనివాస రావు , మేరా యువ భారత్ అకౌంట్స్ అధికారి కమరతపు భాను చందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించినందుకుగాను స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యాజమాన్యానికి , న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వారందరికీ మేరా యువ భారత్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మున్నేరు చెక్‌డ్యామ్ కూల్చివేత కాంగ్రెస్ విధ్వంస పాలనకు నిదర్శనం: ఖమ్మం బీఆర్ఎస్ నేతలు

### - అభివృద్ధి విధ్వంసానికి పాల్పడిన మంత్రులు తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి, జూలై 29 (భద్రాద్రిన్యూస్):** ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్ వద్ద మున్నేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేయడం ప్రజా ప్రయోజనాలను విస్మరించిన విధ్వంసకర పాలనకు నిదర్శనమని బీఆర్ఎస్ నేతలు విమర్శించారు. బుధవారం చెక్‌డ్యామ్ కూల్చివేసిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సందర్శించి పరిస్థితిని పరిశీలించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెక్‌డ్యామ్ కూల్చివేత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, అనాలోచిత నిర్ణయాలు, ముందుచూపు లేని పాలనకు ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. కేసీఆర్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనుల ఆనవాళ్లను చెరిపివేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని, ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ మంత్రులు తుమ్మల, పొంగులేటి అదే విధానాన్ని అమలు చేస్తూ అభివృద్ధి విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపించారు. ముఖ్యంగా ఖమ్మం నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులను ధ్వంసం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా మారిందని విమర్శించారు. ఖమ్మం నగరానికి దీర్ఘకాలిక తాగునీటి భద్రత కల్పించాలనే లక్ష్యంతో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రకాశ్‌నగర్ వద్ద మున్నేరు వాగుపై సుమారు రూ.8 కోట్ల వ్యయంతో చెక్‌డ్యామ్ నిర్మించారని గుర్తు చేశారు. ఈ చెక్‌డ్యామ్ నిర్మాణం వల్ల మున్నేరు పరివాహక ప్రాంతంలో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగి, నగర వ్యాప్తంగా నీటి లభ్యత మెరుగుపడటంతో తాగునీటి సమస్యకు గణనీయమైన ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ప్రజల ప్రయోజనాలను పూర్తిగా పక్కనపెట్టి, ఎలాంటి ప్రత్యామ్నాయ కార్యాచరణ లేకుండానే రాజకీయ కక్షసాధింపు ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చెక్‌డ్యామ్‌ను పూర్తిస్థాయిలో కూల్చివేసిందని ఆరోపించారు. దీని ఫలితంగా భవిష్యత్తులో ఖమ్మం నగరం నీటి నిల్వలను కోల్పోయి తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొనే ప్రమాదం ఉందని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అలాగే, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం



సుమారు రూ.525 కోట్ల వ్యయంతో మున్నేరుకు ఇరువైపులా 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. దానవాయిగూడెం నాగార్జునసాగర్ కాలువ ప్రాంతం నుంచి ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి వరకు సుమారు 60 అడుగుల ఎత్తుతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయని, ఈ నిర్మాణం పూర్తయితే భవిష్యత్తులో వరదల నుంచి నగరానికి మెరుగైన రక్షణ లభిస్తుందని వివరించారు. అయినప్పటికీ, చెక్‌డ్యామ్ కారణంగానే వరదలు వస్తున్నాయంటూ తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వం దానిని కూల్చివేసిందని విమర్శించారు. ప్రజలకు మేలు చేసే చెక్‌డ్యామ్‌ను తొలగించడం ద్వారా నగరంపై నీటి కొరతను కాంగ్రెస్ ప్రభుత్వమే ఆహ్వానించిందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో సుమారు రూ.90 కోట్లతో ఐదు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి భూగర్భ జలాలను పెంపొందించే దిశగా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ప్రకాశ్‌నగర్ చెక్‌డ్యామ్ నిర్మాణానికి ముందు సంబంధిత అధికారులు, ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లు సమగ్ర సర్వే నిర్వహించి, సాంకేతిక నివేదికలు (డీపీఆర్‌లు) సిద్ధం చేశారని ఆ నివేదికల ఆధారంగానే గత ప్రభుత్వం చెక్‌డ్యామ్ నిర్మించిందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే అధికార యంత్రాంగంతో విరుద్ధమైన నివేదికలు తయారు చేయించి కూల్చివేతకు మార్గం సుగమం చేసిందని ఆరోపించారు. సుమారు 200 మీటర్ల పొడవు, 3 మీటర్ల ఎత్తుతో నిర్మించిన ఈ చెక్‌డ్యామ్‌ను 2023 వరదలను సాకుగా చూపుతూ ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు ప్రజలకు వెల్లడించకుండా హడావుడిగా కూల్చివేసిందని విమర్శించారు.



ప్రజలకు ఉపయోగపడే శాశ్వత ఆస్తులను సంరక్షించి మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రజోపయోగ నిర్మాణాలను ధ్వంసం చేయడానికే పరిమితమైందన్నారు. కొత్త అభివృద్ధి పనులు చేపట్టలేక, గత ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కూల్చివేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనగా మారిందని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్తులో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలను పెంచడం, చెరువులు, వాగులు, చెక్‌డ్యామ్‌లను సంరక్షించడం, భూగర్భ జలాలను పరిరక్షించడం వంటి ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దీని కారణంగా రానున్న రోజుల్లో ఖమ్మం నగరం తీవ్ర తాగునీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణిని విడనాడి ఖమ్మం నగర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర తాగునీటి కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే మున్నేరు వాగులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పునరుద్ధరించే చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గుండాల కృష్ణ, బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, బత్తుల మురళిప్రసాద్, ఖమర్, పాలడుగు పాపారావు, మాటేటి నాగేశ్వరరావు, తోట రామారావు, తాజుద్దీన్, మెంతుల శ్రీశైలం, ఎర్రా అప్పారావు, మాటేటి కిరణ్, కొప్పెర నర్సింహారావు, ముక్కాల రాజేశ్, రఘు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంత్ శిరోమణి శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకలు

### - ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి




**కొత్తగూడెం అర్బన్ ,జూలై 29( భద్రాద్రిన్యూస్ ):** భారతీయ జనతా పార్టీ జాతీయ, రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాకేష్ బాబు నేతృత్వంలో సంత్ శిరోమణి శ్రీ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం మండల కేంద్రమైన లక్ష్మీదేవి పల్లి లోని పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత బిజెపి జిల్లా నాయకులతో పాటు, కార్యకర్తలు శ్రీ రవిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి, దీపాలంకరణ చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... "సమాజంలో సమతా భావాన్ని, సోదరభావాన్ని పెంపొందించడానికి సంత్ రవిదాస్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. అంతేగాక ఆయన అనుసరించిన విధానాలు, చేసిన సేవలు అనన్యసామాన్యమైనవన్నారు. కుల, మత రహిత సమాజ స్థాపన కోసం ఆయన తన జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే ఆయన చూపిన భక్తి మార్గం, సమతా సిద్ధాంతాలు నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమైనవని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంత్ రవిదాస్ ఆశయాలకు అనుగుణంగా 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' మంత్రంతో ముందుకు సాగుతోందని వెల్లడించారు. రవిదాస్ మహారాజ్ ఆలోచనలు, ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరణలో పెట్టాలని నాయకులను కోరారు. తదానంతరం పెద్దలకు, గురువులకు శాలువా కప్పి సన్మానం చేసి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, బిజెపి కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, యువ మోర్చా అధ్యక్షుడు మోహనకృష్ణ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ధార్మిక సెల్ అధ్యక్షుడు సుధాకర్, జిల్లా ఆఫీస్ కార్యదర్శి దొరిశెట్టి కుమార్, యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ, నల్లగట్ల తిరుపతయ్య, ముత్యాల వంశీ, భూక్య మోహన్, బానోత్ కుమార్, వీర ప్రతాప్, చర్ల రమేష్ బాబు, నారపోగు రాఘవలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ జయ శ్లోక హై స్కూల్ లో "వ్యాస పౌర్ణమి" వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్):** స్థానిక శ్రీ జయ శ్లోక (SJS) హై స్కూల్ లో "వ్యాస పౌర్ణమి" వేడుకలు చాలా అద్భుతంగా జరిగాయి. ముందుగా ఏ మహర్షి పేరు మీద ఈ పండుగ జరుపుకుంటున్నామో ఆ వేద వ్యాసుని వేషధారణతో మరియు జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య వారి వస్త్ర ధారణతో విద్యార్థులు రావడం ఆకట్టుకున్నది. అలానే ఆ విద్యార్థులు మాట్లాడుతూ వ్యాస పౌర్ణమి విశేషాలని, గురువుని గౌరవించుకోవలసిన బాధ్యతని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలతో ఎంతో ఆనందంగా గురు పౌర్ణమి వేడుకలు జరిగాయి. టీచర్స్ అందరికీ కూడా ప్రిన్సిపాల్ మేడమ్ కంకణాలు కట్టి, విద్యార్థుల భవిష్యత్తు కి అందరూ కంకణ బద్ధులై ఉండాలని సూచించారు. శైలజ మేడమ్ ఉత్సాహ భరితంగా యాంకరింగ్ చేయగా, మాధవి మేడమ్ మాట్లాడుతూ, టీచర్స్ అందరం, ప్రతి విద్యార్థిని మంచిగా చదివించుకుంటామని, వారికి సత్ప్రవర్తనను నేర్పిస్తూ మంచి విద్యను అందించేందుకు కంకణ బద్ధులమై ఉన్నామని అన్నారు. పిల్లలందరూ, తెల్లని దుస్తులు కాషాయం కండువా ధరించి ఆనందంగా గురువుల మాట వింటూ చక్కని డిసిప్లైన్ ను పాటిస్తూ చదువుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. స్కూల్ కరెస్పాండంట్ షిఫాలీ జగదీష్ శర్మ గారు మాట్లాడుతూ, వ్యాసుని పేరు మీద వచ్చిన ఈ పండుగ మనలోని అజ్ఞానాన్ని పారద్రోలి, జ్ఞానజ్యోతిని వెలిగిస్తుందని చెప్పారు. చిన్న స్కిట్ ద్వారా అజ్ఞానమంటే, జ్ఞానం అంటే ఏమిటో వివరించారు. గురువులని నమ్ముకుంటేనే మనకి చక్కని జీవితం వుంటుందని, గురువులేని వానికి మార్గమే లేదని వివరించారు. టీచర్స్ కూడా పిల్లల మీద పూర్తి ప్రేమతో మెలుగుతూ వారికి చక్కని జీవితాన్ని అందించాలని ఆకాంక్షించారు. జై బోలో వ్యాస భగవాన్ కి, జై బోలో శ్రీ మేధా దక్షిణామూర్తి కి, జై బోలో ఆది శంకరాచార్యుల వారికి అని అందరూ నినందిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

# భద్రాచలం లో కాసం ఫ్యాషన్స్ ఎగ్జిబిషన్ ఘన ప్రారంభం




**ఖమ్మం ప్రతినిధి ,జూలై 29 (భద్రాద్రిన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన కాసం ఫ్యాషన్స్ మాల్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశాలలో 29 శాఖలతో విస్తరించిందన్నారు. ఈ క్రమంలో భద్రాచలం లో ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటి యాంకర్ రష్మీ గౌతమ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం రష్మీ మాట్లాడుతూ, భద్రాచలం ప్రజలు కాసం ఫ్యాషన్స్ ఎగ్జిబిషన్ మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. కాసం ఫ్యాషన్స్ మాల్ డైరెక్టర్లు కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ "ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్‌లో మహిళలు, పురుషులు, యువత, పిల్లల కోసం తాజా ఫ్యాషన్ కలెక్షన్స్, అలాగే వివాహాలు, శుభకార్యాలకు ప్రత్యేకమైన భారీ వెడ్డింగ్ కలెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ ఎగ్జిబిషన్ తో ప్రజలు ఇకపై పెళ్లి షాపింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలు తమ తమ శుభ కార్యక్రమం ఏది ఉన్న ఒకసారి కాసం ఫ్యాషన్స్ షాపింగ్ మాల్ కు సకుటుంబ సపరివారంగా విచ్చేసి ఒక నూతన షాపింగ్ ఒరవడి సృష్టించాలని డైరెక్టర్స్ కోరారు.

# డ్రైనేజీ లేక ఇళ్లలోకి వరద నీరు..
# మాజీ సర్పంచ్ ఇంట్లోకి వర్షపు నీటి ప్రవాహం!??

**- నాగారం గ్రామంలో వర్షం వస్తే చాలు.. ప్రజలకు కష్టాలే కష్టాలు**

**- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిన డ్రైనేజీ సమస్య..**

**తక్షణమే శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్**



**వాజేడు జులై 29 భద్రాద్రి న్యూస్ :** వాజేడు,మండల పరిధిలోని నాగారం, గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ బోధ బోయిన కృష్ణ నివాసంలోకి భారీగా వర్షపు నీరు చేరింది. దీంతో ఇల్లు పూర్తిగా జలమయంగా మారి, ఇంట్లోని సామగ్రి తడిసిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గ్రామంలో కనీస డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో రోడ్లపై, ఇళ్ల పరిసరాల్లో నీరు నిలిచిపోయి చివరకు ఇళ్లలోకి చేరుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రతి వర్షాకాలంలో సమస్య పునరావృతమవుతున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపక పోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మాజీ సర్పంచ్ ఇంటికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఇప్పటికైనా స్పందించి నాగారం గ్రామంలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబాలను అధికారులు తక్షణమే గుర్తించి, నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. నాగారం గ్రామంలో తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారీ ఇళ్లలోకి నీరు.. ప్రజలు అవస్థలు పడుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిశీలించి, తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నాగారం గ్రామ ప్రజల ఇబ్బందులకు వెంటనే పరిష్కారం చూపి, వర్షపు నీటి సమస్య నుంచి గ్రామానికి విముక్తి కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఐఆర్‌పీఎం (జీఎం) కవిత నాయుడును సన్మానించిన టీజీబీకేఎస్ యూనియన్



**కొత్తగూడెం అర్బన్, జూలై 29( భద్రాద్రిన్యూస్):** ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సింగరేణి ఐఆర్‌పీఎం (జనరల్ మేనేజర్) కవిత నాయుడును తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టీజీబీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీజీబీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో కార్మికుల సంక్షేమం, పారిశ్రామిక సంబంధాల పరిరక్షణకు కవిత నాయుడు అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆమె ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ సెక్రటరీ శివకుమార్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ తదితరులు పాల్గొని కవిత నాయుడుకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# చదువుతోనే భవిష్యత్‌కు బాట..

**- లక్ష్యసాధనకు పట్టుదలే ఆయుధం!!!**

**- ప్రభుత్వ పాఠశాల నుంచి డాక్టర్‌గా ఎదిగా..**

**ప్రజాసేవే లక్ష్యంగా ఎమ్మెల్యేగా: విద్యార్థులకు**

**డాక్టర్ తెల్లం వెంకట్రావు హితబోధ???**





**చర్ల జులై 29 భద్రాద్రి న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచించారు. చర్ల మండలంలోని ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుని డాక్టర్‌గా ఎదిగానని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని విద్యార్థులకు వివరించారు. జీవితంలో ఎదగాలంటే లక్ష్యంపై గురి.. సాధించాలంటే కష్టపడే తత్వం ఉండాలని హితవు పలికారు. అనంతరం పాఠశాల భోజనశాలను పరిశీలించిన ఎమ్మెల్యే.. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రధానమని, నాణ్యమైన భోజనం అందించడంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన ఎమ్మెల్యే.. పాఠశాలకు సంబంధించిన సమస్యలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజ్ వర్మ, ఎస్సై నరసింహారెడ్డి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ సందర్భంగా జీఎం ఎన్. దామోదర్‌రావుకు టిబీజీకేఎస్ ఘన సన్మానం




**కొత్తగూడెం అర్బన్, జూలై 29 (భద్రాద్రిన్యూస్):** ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న సెంట్రల్ వర్క్‌షాప్ జనరల్ మేనేజర్ ఎన్. దామోదర్‌రావును తెలంగాణ బొగ్గుఘని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ మాట్లాడుతూ, దామోదర్‌రావు సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేష సేవలందించారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొంటూ, పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, సెంట్రల్ సంయుక్త కార్యదర్శి కిరణ్, సెంట్రల్ కమిటీ సభ్యులు కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, కార్పొరేట్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శివకుమార్, బ్రాంచ్ కమిటీ సభ్యుడు రవివర్మ, సెంట్రల్ వర్క్‌షాప్ ఫిట్ సెక్రటరీ సూరజ్, అసిస్టెంట్ ఫిట్ అమరేందర్, సివిల్ డిపార్ట్‌మెంట్ ఫిట్ సెక్రటరీ సూర్యనారాయణ, టిబీజీకేఎస్ నాయకులు అహరోన్, రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ష బీభత్సం..

- చీకుపల్లి ఇసుకవాగు డైవర్షన్ ప్రమాదకరం!
- ఎప్పుడు తెగిపోతుందో తెలియని బ్రిడ్జి..
- 25 గ్రామాల ప్రజల్లో భయాందోళన!



**వాజేడు జులై 29 : భద్రాద్రి న్యూస్ :** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో చీకుపల్లి సమీపంలోని ఇసుకవాగు డైవర్షన్ రోడ్డు, బ్రిడ్జి ప్రమాదకరంగా మారాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో డైవర్షన్ కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో 25 గ్రామాల ప్రజల రాకపోకలు ఎప్పుడు నిలిచిపోతాయో తెలియని దుస్థితి నెలకొంది. అత్యవసర పరిస్థితుల్లో ఏ మార్గం ద్వారా వెళ్లాలో తెలియక ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**వర్షం వస్తే చాలు.. ప్రాణాలు అరచేతిలో!**

చీకుపల్లి:రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చీకుపల్లి సమీపంలోని ఇసుకవాగు డైవర్షన్ రోడ్డు, బ్రిడ్జి ప్రమాదకరంగా మారాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులో నీటి ప్రవాహం భారీగా పెరగడంతో డైవర్షన్ రోడ్డు, బ్రిడ్జిపై వరద నీటి ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. దీంతో ఎప్పుడు తెగిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. డైవర్షన్ కొట్టుకుపోతే 25 గ్రామాల ప్రజలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో అనారోగ్యంతో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించాల్సి వచ్చినా, గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు ప్రయాణించాల్సి వచ్చినా ఏ దారి ద్వారా వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. డైవర్షన్ తెగిపోతే 25 గ్రామాల ప్రజలు పూర్తిగా రాకపోకలకు దూరమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రతకు ముప్పు పొంచి ఉన్నా అధికారులు ఇప్పటివరకు శాశ్వత పరిష్కారంపై దృష్టి పెట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డైవర్షన్ రోడ్డు, బ్రిడ్జి వద్ద తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి, 25 గ్రామాల ప్రజలకు సురక్షిత రాకపోకలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# భారీ వర్షాలు.. ప్రజలారా అప్రమత్తం!

**- అత్యవసరమైతేనే బయటకు రండి.. లేకుంటే ఇంటికే పరిమితం!**

**- వాగులు, వంకలు పొంగే ప్రమాదం.. ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లొద్దు!**

**- లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి**

**- బీఎస్పీ చర్ల మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు**




**చర్ల జులై 29 భద్రాద్రి న్యూస్ :** మండల పరిధిలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) చర్ల మండల అధ్యక్షుడు పాయల మోహన్‌రావు సూచించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా అత్యవసర పని ఉంటేనే ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలని, అనవసర ప్రయాణాలను పూర్తిగా నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల కారణంగా మండలంలోని వాగులు, వంకలు, కాలువలు ఉప్పొంగే అవకాశం ఉందని, ఈ సమయంలో ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు పాటించాలని మోహన్‌రావు సూచించారు. ముఖ్యంగా వాగులు, వంకలు దాటే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల వైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు వర్షాల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు బయటకు వెళ్లకుండా సహకరించాలని, అధికారులు సూచించే భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని పాయల మోహన్‌రావు విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతే ముఖ్యమని, భారీ వర్షాల సమయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి తమతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధ్రువ నరసింహారావు, కాకా నరసయ్య, సోయం శ్రీమూర్తి, కారం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పోషకాహారంతో తొలి అడుగు

**-ఇల్లూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకం ప్రారంభం**



**మధిర, జూలై 29 (భద్రాద్రిన్యూస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారం,విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ఉచిత అల్పాహార పథకం ఇల్లూరు గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి ఆదేశాల మేరకు ఇల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిర మార్కెట్ యార్డులోని సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ద్వారా హరే కృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం అందించారు. ఇల్లూరు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపరపు సంగయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు మార్తా ఈశ్వరరావు,కోట రాకేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ..పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం అందించడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట.వెంకటేశ్వర్లు, కోట.వాసు,కోట.మరియదాసు,కటారపు.పుల్లయ్య,గద్దల.రాకేష్,గద్దల.వినయ్, గద్దల.కళ్యాణ్, మస్తాన్,జాన్,రాజిబాబు,పాఠశాల ఉపాధ్యాయలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాళిపేరుకు వరద ఉధృతి.. 22 గేట్లు ఎత్తివేత??



**చర్ల జులై 29 భద్రాద్రి న్యూస్:** చర్ల,మండలంలోని తాలిపేరు ఇరిగేషన్ ప్రాజెక్టుకు నీరు భారీగా పోటెత్తుతోంది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాజెక్టు నీటిమట్టం దాదాపు పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకోవడంతో 22 గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 30,024 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 73.39 మీటర్లకు చేరుకుంది. ప్రాజెక్టు నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నది పరివాహక ప్రాంతాల్లోకి ప్రజలు వెళ్లవద్దని, ముఖ్యంగా వాగులు, వంకలు, నదులను దాటే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరించారు.

# మైనర్ల డ్రైవింగ్‌పై ఉక్కుపాదం.. తల్లిదండ్రులపై కూడా చర్యలు

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రూ. 25 వేల వరకు జరిమానా, కేసులు: కారేపల్లి సీఐ నునావత్ సాగర్**

**కారేపల్లి, జూలై 29 (భద్రాద్రి న్యూస్):** మైనర్లు వాహనాలు నడపడం ఆందోళనకరంగా మారిందని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ హెచ్చరించారు. గ్రామాలు, ప్రధాన రహదారులపై మైనర్లు అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పిల్లలు కోరుతున్నారనే కారణంతో లేదా ఇతరులతో పోల్చి చూడకుండా ఉండాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం పెద్ద తప్పిదమని సీఐ పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బైకులు నడపడం ప్రమాదాలకు దారితీస్తోందని, పిల్లల కదలికలపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొంతమంది యువకులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలై రహదారులపై ప్రమాదకర స్టంట్లు, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. 18 సంవత్సరాలు నిండి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారే వాహనాలు నడపాలని సీఐ తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై కేసులు నమోదు చేసి రూ.25 వేల వరకు జరిమానా విధించడంతో పాటు వాహనాలను జప్తు చేసే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ర్యాష్ డ్రైవింగ్, గంజాయి సేవించి వాహనాలు నడిపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకుండా వారి భవిష్యత్తును, ప్రాణాలను కాపాడాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్ విజ్ఞప్తి చేశారు.




# స్త్రీ శక్తి భవనమా... అవినీతికి అడ్డానా?

**- నాసిరకం మెటీరియల్‌తో నిర్మాణమంటూ గ్రామస్థుల తీవ్ర ఆరోపణలు**

**- అధికారుల కనుసన్నల్లోనే నాణ్యతకు తూట్లు..**

**- విచారణ చేపట్టాలని డిమాండ్.**

**బోనకల్, జూలై 29 (భద్రాద్రి న్యూస్):** బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం పక్కన నిర్మిస్తున్న స్త్రీ శక్తి భవనం పనులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించాల్సిన భవనంలో నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా గాలికొదిలేసి నాసిరకం మెటీరియల్‌తో పనులు చేస్తున్నారంటూ గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో నిర్మించే భవనం తరతరాలకు ఉపయోగపడేలా ఉండాల్సి ఉండగా, కాంట్రాక్టర్ లాభాల కోసం నాసిరకం నిర్మాణం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవనం ప్రారంభమైన కొద్ది సంవత్సరాల్లోనే పగుళ్లు, శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాల్సిన సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే నాసిరకం పనులు జరుగుతున్నా ఎలాంటి అభ్యంతరం చెప్పకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అంటున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా, నాణ్యత లేకుండా నిర్మాణాలు జరిగితే ప్రజాధనం వృథా కావడం ఖాయమని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు పనులను నిలిపివేసి, నాణ్యతపై సాంకేతిక విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వ భవనాలు ప్రజల ఆస్తి... కాంట్రాక్టర్ల లాభాల కోసం నాణ్యతను బలి చేయొద్దు అని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఈఈ అశోకును ఎవరైనా కోరుదామని ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

# మూడు నెలల చిన్నారి ప్రాణాలను కాపాడండి

**- అత్యవసర గుండె శస్త్రచికిత్సకు రూ.10 లక్షలు అవసరం.. దాతలు, ప్రజాప్రతినిధుల సాయం కోరుతున్న తల్లిదండ్రులు**



**కారేపల్లి, జులై 29 (భద్రాద్రి న్యూస్ రాములు ):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కొత్తతండాకు చెందిన బాదావత్ నాగేష్ -- బాదావత్ సరిత దంపతుల రెండో కుమారుడు జన్మించి కేవలం మూడు నెలలకే ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. జన్యుపరమైన తీవ్రమైన గుండె లోపంతో బాధపడుతున్న చిన్నారికి వెంటనే శస్త్రచికిత్స చేయాల్సి ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల అంచనా ప్రకారం గుండె శస్త్రచికిత్స, ఆసుపత్రి చికిత్స, మందులు తదితర ఖర్చులకు సుమారు రూ.10 లక్షలు అవసరమవుతాయి. అయితే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన నాగేష్-- సరిత దంపతులు అంత పెద్ద మొత్తాన్ని భరించే పరిస్థితిలో లేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా బిడ్డకు సమయానికి చికిత్స అందితే ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దయచేసి మానవత్వంతో స్పందించి మీకు తోచినంత సహాయం చేయండి. మీరు అందించే ప్రతి రూపాయి మా బిడ్డకు కొత్త జీవితాన్ని అందించడంలో తోడ్పడుతుంది" అని చిన్నారి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులు స్పందించి చిన్నారి చికిత్సకు అవసరమైన ఎల్‌ఓసీ (రాజ) మంజూరు చేసి కుటుంబానికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు. సహాయం చేయదలచిన దాతలు ఫోన్‌పే / గూగుల్ పే నంబర్: 9542488058 కు తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఒక చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు మీ వంతు చేయూత అందించండి. మీ సహాయం ఆ కుటుంబానికి ఆశాకిరణం కావచ్చు.

# మాదారం ఆరోగ్య కేంద్రానికి ఫ్రిజ్ విరాళం

**- సర్పంచ్ ఉమా నరేష్ చొరవతో రూ.20 వేల విలువైన ఫ్రిజ్ అందజేసిన దాత -కిలారి వెంకటేశ్వరరావు**

**కారేపల్లి, జూలై 29 (భద్రాద్రి న్యూస్):** ప్రజా సంక్షేమంలో రాజీపడబోమని, గ్రామ ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపడమే తన లక్ష్యమని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర్ ఉమా నరేష్ అన్నారు. సర్పంచ్ చొరవతో దాతల సహకారంతో మాదారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.20 వేల విలువైన ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్రిజ్ లేకపోవడంతో కుక్క కాటు, పాము కాటు, తేలు కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వ్యాక్సిన్లను నిల్వ చేయడం కష్టంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ ఉమా నరేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన దాత కిలారి వెంకటేశ్వరరావు దంపతులు రూ.20 వేల విలువైన ఫ్రిజ్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది సర్పంచ్ ఉమా నరేష్‌తో పాటు దాత కిలారి వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఫ్రిజ్ ఏర్పాటు కావడంతో అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండి అత్యవసర సమయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని గ్రామ పెద్దలు, గర్భిణీలు, రైతులు, యువకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ ఉమా నరేష్ సేవలను వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని, దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, ఏఎన్ఎం పుష్ప, చందన, కిలారి వెంకటేశ్వర్లు, కాసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర్ శారద, అజ్మీర్ రజిని, భారతి, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# కష్నా కుటుంబానికి అండగా పోలంపల్లి తండా

**– దశదిన కర్మకు బియ్యం, కూరగాయలు, నగదు అందజేసిన దాతలు**



**కారేపల్లి, జూలై 29 (భద్రాద్రి న్యూస్):** కారేపల్లి మండలం పోలంపల్లి తండాకు చెందిన గుగులోత్ కష్నా ఇటీవల మృతి చెందగా, ఆయన దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆర్థికంగా అండగా నిలిచారు. పోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీ 50 కిలోల బియ్యాన్ని, సోలార్ కాంట్రాక్టర్ అజ్మీర్ యుగంధర్ మరో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. గ్రామ యువకులు కూడా 50 కిలోల బియ్యాన్ని సమకూర్చగా, గుగులోత్ లకుపతి కూరగాయలను అందించారు. గ్రామ పెద్దలు నగదు రూపంలో ఆర్థిక సాయం చేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారావత్ హేమలత బాలాజీ మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు గ్రామం మొత్తం అండగా నిలవడం మంచి సంప్రదాయమని అన్నారు. సమాజంలో ఇలాంటి సేవాభావం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్రు నాయక్, గుగులోత్ కూన, జరపల భవ్‌సింగ్, వార్డు సభ్యులు సంపత్, భానోత్ లావణ్య, లక్ష్మణ్, రాందాస్, మంగీలాల్, లాల్‌సింగ్, దేవులాల్, లకుపతి, వినాయక్, గణేష్, గ్రామ యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని కష్నా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శిగా సి.వై. పుల్లయ్య ఎన్నిక

**వైరా, జూలై 29,( భద్రాద్రి న్యూస్)** :సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ సి.వై. పుల్లయ్యను ఏకగ్రీవంగా నిన్న జరిగిన ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఎన్నుకున్నది. ఇప్పటి దాకా జిల్లా కార్యదర్శిగా కొనసాగిన కా॥ గోకినేపల్లి వెంకటేశ్వరరావు పై కమిటీల బాధ్యతల రీత్యా, కొంత అనారోగ్యం రీత్యా తను జిల్లా బాధ్యతల నుంచి రిలీవ్ అయ్యారు. ఆ స్థానంలో సుదీర్ఘకాలంగా ఉ ద్యమంలో కొనసాగుతున్న, విద్యార్థి, యువజన, ప్రజా ఉద్యమాలలో 3 దశాబ్ధాల కాలంగా పనిచేస్తున్న కా॥ సి.వై. పుల్లయ్యను రాష్ట్ర బాధ్యుల సమక్షంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది.అలానే జిల్లా కమిటీ సమావేశం జిల్లాలో రైతాంగం, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న పరిస్థితులను చర్చించింది. జిల్లాల ప్రజా ఉద్యమ నిర్మాణానికి అనేక కార్యక్రమాలు తీసుకున్నది. అలానే ఈ రోజు జరిగిన (ప్రెస్మీట్లో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర నాయకులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రామయ్య, అశోక్, గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, బందెల వెంకయ్య, తదితరులు మాట్లాడుతూ...

1) రేవంత్ రెడ్డి ప్రభుత్వం 3 సం॥రాల క్రితం ఇచ్చిన వాగ్దానం ప్రకారం వృద్ధాప్య, వితంతు తదితర పెన్షన్లు వెంటనే పెంచాలి. అలాగే వ్యవసాయ కార్మికులకు, ఆటో కార్మికులకు ఇస్తానన్న పెన్షన్లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది.

2) కేంద్ర ప్రభుత్వం జంతర్ మంతర్లో లో, దేశంలోని ఇతర ప్రాంతాలలో ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులు పెట్టడం, అరెస్టులకు పూనుకోవడం దుర్మార్గమైన చర్య. కేసులన్ని ఎత్తివేస్తామని ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలి. కేసులను వుపసంహరించుకోవాలి. అరెస్టులను ఆపాలి. అలానే ఉద్యమకారులపై విచక్షణా రహితంగా చేసిన అమానుష హింసాకాండపై స్వతంత్ర్య న్యాయమూర్తుల బృందంతో విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

3) రాష్ట్రంలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటిని తక్షణమే విడుదల చేయాలి. బకాయిలు ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో, కళాశాలల భవితవ్యంతో ఆడుకోవడం సరైంది కాదు, పాత బకాయిలు ఇస్తూనే, ఫీజు రీయంబర్స్మెంట్ ఏ ఏడాదికి ఆ ఏడాది ఇచ్చే విధానం పకడ్బందీగా అమలులోకి తీసుకురావాలి.

4) రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించక పోవడం విద్యాశాఖపై వున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. యూనివర్సిటీల నుంచి ప్రభుత్వబడుల దాకా తీవ్ర నిధుల కొరత, సమస్యలతో సతమతమవుతున్నాయి. సౌకర్యాలు లేక శిథిలమవుతున్నాయి. ఇప్పటికే వేల బడులు మూసివేశారు. విద్యాశాఖను ఒక ముఖ్యమైన భాగంగా తీసుకొని, తగిన నిధులు కేటాయించాలి.

5) తెలంగాణా ఉద్యమకారుల గుర్తింపును పారదర్శకంగా చేయాలి. పైరవీలకు తావివ్వరాదు. అలానే ఉద్యమకారులను ఎ.బి.సి.డిలుగా వర్గీకరించి వారికి ప్రభుత్వ పథకాన్ని వర్తింప చేయాలి. తక్షణమే అమలు చేయాలి.

6) ఖమ్మం జిల్లాలో మిగిలిన పోడు భూములన్నింటికి పట్టాలు ఇవ్వాలి.




7) గోదావరి జలాలను పాలేరు వరకు మళ్ళించేలా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో బందెల వెంకయ్య, కమ్మ కోమటి నాగేశ్వరరావు, టీ. ఝాన్సీ పి. శోభ, కే.శ్రీనివాస్, తిమ్మిడి హనుమంతరావు తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు

బయోడేటా

---

1.పేరు: సివైపుల్లయ్య. "హోదా : సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్ని కోచదువుండిగ్రీ(దూా 19490700086

స్వగ్రామం: కోరట్ల గూడెం, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా

తల్లిదండ్రులు: 'బచ్చల కూర చంద్రమ్మ, యలమండయ్య,

**నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంటం**

జీవిత సహచరి: టి ఝాన్సీ లక్ష్మి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి, జిల్లా నాయకురాలు, ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కోశాధికారిగా పనిచేస్తున్నారు. కుమారుడు జేపీ స్టాలిన్, బి ఏ, ఎల్ ఎల్ బి

2. 1983లో జడ్పీఎస్ఎస్ రాజేశ్వరపురంలో, 1985లో ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ఏనుకూరు హై స్కూల్ విద్యాభ్యాసం చే స్తుండగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు పరిచయమైనది.

3. 1989-91లో నెలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతూ పూర్తి కాలం కార్యకర్తగా రావడం జరిగింది. 1994-96 వరకు ఎస్ఆర్ అండ్ బిజిఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ చదవటం జరిగింది.

4. పి డి ఎస్ యు తిరుమలాయపాలెం తాలూకా కమిటీ మెంటర్గా, నెలకొండపల్లి ఏరియా కమిటీ కార్యదర్శి గా, మొట్టమొదటి పాలేరు డివిజన్ కమిటీ వ్యవస్థాపక కార్యదర్శిగా, 1994లో ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావటం జరిగింది.

5. 2004లో ప్రగతిశీల యువజన సంఘం సి వై ఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, 2012లో 2015, 2018లో రాష్ట్ర కార్యదర్శిగా మూడు దఫాలుగా కొనసాగటం జరిగింది.

6. 2011లో సీపీఐ ఎంఎల్ ఉమ్మడి న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడిగా, కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. 2018లో పాలేరు డివిజన్ కార్యదర్శిగా పనిచేయడం జరిగింది.

7. 1992లో ఆనాటి పార్టీ లైన్ ప్రకారం 2 సంవత్సరాలు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం జరిగింది.



8. 2022 సంవత్సరంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం జరిగింది. ఉద్యమ కాలంలో నాలుగు సార్లు జైలు జీవితం గడపడం జరిగింది. అనేక దాడులు, కేసులు, నిర్బంధాలు ఎదుర్కోవటం జరిగింది.

9. 1990లో సారా వ్యతిరేక ఉద్యమం, 1996 మార్చి 10న మిర్చి రైతాంగానికి మద్దతు ధరల సాధన ఉద్యమం, దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధనకై మహా పాదయాత్రలో, మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమం 2000 సంవత్సరంలో బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమంలో, ఖమ్మంలో పీజీ, లా కళాశాల పాదన ఉద్యమం, గుట్కా వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నాను,

10. జిల్లాలో పోడు భూముల సాధన ఉద్యమంలో కీలకంగా పాల్గొనడం జరిగింది జిల్లా, రాష్ట్ర స్థాయి అనేక విద్యార్థి, యువజన ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించడం జరిగింది.

11. హైదరాబాద్ లో, హిమాయత్ నగర్ లో జార్జి రెడ్డి స్మారక స్తూపం నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొనడం జరిగింది.

12. 1995లో హైదరాబాదులో జరిగిన పిడిఎస్యు రజతోత్సవాల సందర్భంగా ఖమ్మం నుండి హైదరాబాదుకు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొనడం. జరిగింది.

13. ఐటీడీఏ పాఠశాలల ప్రైవేటీకరణ పేరుతో స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే జీవోకు వ్యతిరేకంగా జిల్లాలో, రాష్ట్రస్థాయిలో వేలాది మంది తోఉద్యమం చేసి, విజయం సాధించడం జరిగింది.

14. మహిళలను ఆత్మహత్యలకు పురి కొలుపుతున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలను నిషేధించాలని నిరంతర ఉద్యమం చేసి విజయం సాధించడం జరిగింది.

15. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల విద్యార్థుల సమస్యలు లెక్చరర్స్ పోస్టుల ఖాళీలు భర్తీ చేయాలని, నూతన బిల్డింగులు నిర్మాణం. చేయాలని చలో ఇంటర్మీడియట్ బోర్డు, కాకతీయ యూనివర్సిటీ కార్యక్రమం వేలాది మంది విద్యార్థులతో నిర్వహించి విజయాలు సాధించడం జరిగింది.

16. 2017లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించాలని హైదరాబాదులో ఇందిరా పార్కులో 78 గంటల నిరాహార దీక్షలు చేసి విజయం సాదించడం జరిగింది.

17. సహచరులు కామ్రేడ్ చెరాలు, కామ్రేడ్ కోలా శంకర్ లు అమరులు కావటం బాధను కలిగించింది.

18. ఇష్టమైన నాయకులు కామ్రేడ్ షహీద్ భగత్ సింగ్, రాయల సుభాష్ చంద్రబోస్, డాక్టర్ కె బాలగోపాల్, తదితర అనేకమంది అమరవీరులు .

19. విద్యార్థి యువజన మాసపత్రిక తిరుగుబాటు పత్రిక ఎడిటర్ గా కొనసాగడం జరుగుతుంది.

